విశాలాంధ్ర

ప్రకాశం

బాపట్ల

ఆదివారం 20 ఏప్రిల్ 2025 8 పేజీలు

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో

ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్,జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్లా

విశాలాంధ్ర - బాపట్ల : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్ జిల్లా ప్రత్యేకాధికారి కృతిక శుక్లా తెలిపారు. బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామాపురం గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రామాపురం బీచ్ క్లీనింగ్ కార్యక్రమాలలో జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల,జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రామాపురం బీచ్ రాబోయే రోజుల్లో గొప్ప పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రాలకు ధీటుగా బాపట్ల జిల్లా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతాయన్నారు. పర్యాటకుల సౌకర్యం కోసం రహదారులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంద న్నారు.పర్యాటకులు సముద్ర స్నానాలు వెళ్ళినప్పుడు ప్రమాదాలు జరగకుండా రిసార్ట్స్ యజమానులు వారికి అవసరమైన సూచనలు ఇవ్వాలని అని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇంటిలోని చెత్తను మూడు రకాలుగా విభజించి వాటిని డిస్పోజ్ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేయడానికి చర్యలు తీసుకుందన్నారు.రాష్ట్రంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ర్యాలీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంట్లో వాడే చెత్తను 3 రకాలుగా విభజించి తడిచెత్త, పొడిచెత్త ప్రమాదకరమైన వ్యర్థ పదార్థాలను విభజించి గ్రామ పంచాయతీలకు మున్సిపాలిటీలకు ఇవ్వాలని ఆయన ప్రజలకు సూచించారు.బీచ్ ప్రాంతాలకు వచ్చే పర్యాటకులు సముద్రంలోకి వెళ్లే ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై రిసార్ట్స్ యాజమాన్యం చెప్పాలన్నారు.బీచ్ ప్రాంతాలలో ప్రమాదాలు జరిగే చోట తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పర్యాటకు తెలిసే విధంగా నోటీస్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు.పర్యాటకులు సముద్రంలో లోతుకు వెళ్లకుండా జెండాలను ఏర్పాటు చేయాలని చెప్పారు.బాపట్ల సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం ప్రభుత్వం మిగతా 2 లో ...

వక్ఫ్ సవరణ బిల్లు రద్దుచేయాలి

మార్కాపురంలో ముస్లింల భారీ ప్రదర్శన

విశాలాంధ్ర-మార్కాపురం : కేంద్రప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే రద్దుచేయాలని ఏపిమైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ డాక్టర్ షంషేర్ ఆలీబేగ్, వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షులు మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ ఇస్మాయిల్, ముస్లిం జేఏసి నాయకులు ముఫ్త అబ్దుల్ రహమాన్, సీపీఐ, సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం మార్కాపురం పట్టణంలో ముస్లిం జేఏసి ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలీ జామియా మసీదు నుంచి కంభం సెంటర్, పాత బస్టాండు, దోర్నాల బస్టాండు మీదుగా సబ్‌కలెక్టర్ ఆఫీసు వరకూ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం నూతన వక్ఫ్ చట్టాన్ని తెచ్చిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని తన సంఖ్యాబలంతో ఆమోదింప చేసుకుందన్నారు. కార్యక్రమంలో కరిముల్లా, రసూల్, అఫీస్ అయూబాఖాన్, ఇస్మాయిల్, సఫ్దర్ ఆలీబేష్, సీపిఐ నాయకులు అందె నాసరయ్య, సీపీఎం నాయకులు రఫీ, చింతగుంట్ల బాబు, విశ్రాంత వార్డెన్ నజీర్ అహ్మద్, జిలానీ, డాక్టర్ మక్బుల్ బాషా, 'కౌన్సిలర్ సలీమ్, కరీంబాషా, కరీముల్లా, గౌస్ మొద్దీన్, సోషల్ మీడియా రఫి తదితరులు పాల్గొన్నారు.

పీఎం సూర్యఘర్ అమలు చేయాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో పీఎం సూర్య ఘర్ అమలును వేగవంతం చేయాలని, రోజువారిగా పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశమై జిల్లాలో మిగతా 2 లో ...

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం... ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

- ◆ ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి
- ◆ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల పిలుపు

విశాలాంధ్ర-గిద్దలూరు : పర్యావరణాన్ని పరిరక్షించు కుందాం... ఆరోగ్యాన్ని కాపాడు కుందామని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం ఉదయం గిద్దలూరు పట్టణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నగర పంచాయతీ అధికారులు నిర్వహించిన అవగాహన ర్యాలీలో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు సస్యశ్యామలంగా, ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మక తీసుకొచ్చారన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇ-వేస్ట్ సేకరణ చేసి నిల్వ చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన ప్రదేశాల్లో వెయ్యాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో పదివేల జనాభా కంటే ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఈ కార్యకలాపాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ నివారించేందుకు అందరూ సహకరిస్తేనే ఈ స్వర్ణాంధ్ర స్వచంధ్ర కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ శ్రీనివాసులు, మార్కెట్ యార్డు చైర్మన్ బైలడుగు బాలయ్య, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

భారీ పేలుడు సామగ్రి లభ్యం

- ☞ఎస్పీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు
- ☞గ్రానైట్ ముసుగులో జిలేటిన్ స్టిక్స్ అక్రమ రవాణా
- ☞అనుమతులు లేని టన్నులకొద్ది జిలేటిన్ స్టిక్స్
- ☞శాంతి భద్రతలపై పోలీసుల అనుమానం
- ☞పరారీలో పలువురు వైసీపీ నేతలు

విశాలాంధ్ర - బాపట్ల : పర్చూరు నియోజకవర్గంలోని మార్టూరు హైవే సమీపంలో వైసీపీ నేత ఫ్యాక్టరీలో టన్నుల కొద్ది భారీ పేలుడు సామాగ్రి లభ్యమైంది. గ్రానైట్ వ్యాపారం ముసుగులో పేలుడు పదార్థాలు అక్రమ రవాణా బట్టబయలు కావడంతో పర్చూరు నియోజకవర్గ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వైసీపీ నేతలు నియోజకవర్గంలో భారీ కుట్రకు తెర లేపారనే అనుమానాలు తలెత్తుతున్నాయి. నిఘ విభాగం సమాచారంతో అప్రమత్తమైన బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా యంత్రాంగం రంగంలోకి దిగారు. మార్టూరు మండల సీనియర్ వైసీపీ నేత ఫ్యాక్టరీ నివాసం గోడౌన్ లో తనిఖీలు నిర్వహించారు. దీంతో టన్నులకొద్దీ పేలుడు సామాగ్రి లభ్యమైనట్లు తెలుస్తుంది. టన్నులకొద్దీ జిలేటెన్ స్టిక్స్ డంపును పోలీసులు గుర్తించినట్లు సమాచారం. పోలీసులు తనిఖీలు కీలక సమాచారం లభ్యమైనట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. గ్రానైట్ అక్రమ రవాణా ముసుగులో వైసీపీ నేతలు భారీ కుట్రలకు తరలిపారని అనుమానాలపై పోలిసులు దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు.

మిగతా 2 లో ...

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

మొదటి పేజీ తరువాయి

రూ.98 కోట్ల మంజూరు చేసిందన్నారు.రామాపురం బీచ్ అభివృద్ధి కోసం రూ.2 కోట్ల నిధులు మంజూరు చేస్తామని చెప్పారు.రామాపురం బీచ్‌లో పర్యాటకులకు ఇబ్బంది లేకుండా త్రాగునీరు,మరుగు దొడ్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.బీచ్ ప్రాంతంలో విరివిగా మొక్కలు పెంచాలని రిసార్ట్స్ యాజమాన్యం సహకరించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు.సముద్రం ఒడ్డున ఉన్నటువంటి చెట్లను తొలగిస్తే ఊరుకోమని ఆయన చెప్పారు. సముద్రం ఒడ్డున ఉన్నటువంటి సహజంగా ఉన్న చెట్లను ఎవరు కూడా తొలగించవద్దని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.పర్యాటకులు దేవుళ్ళుగా భావించి సేవలు అందిస్తే రిసార్ట్‌లు ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు. ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారన్నారు.స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి పెద్ద ఎత్తున ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. చీరాల నియోజకవర్గంలో బీచ్‌లను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఇంట్లో వ్యర్థ పదార్థాలను ప్రతి ఒక్కరు కూడా మూడు రకాలుగా విభజించి వాటిని పంచాయతీ అధికారులకు అప్పగించాలని ఆయన ప్రజలకు చెప్పారు.ఈ సందర్భంగా రామాపురం బీచ్ ప్రాంతంలో అధికారులు ప్రజాప్రతినిధులు మానవహారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను అధికారులు స్వయం సహాయక సంఘాల సభ్యులు,పారిశుద్ధ కార్మికులతో చేయించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి,ఉద్యానవన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జన్నెమ్మ,ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ వెంకటేశ్వరరావు,సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగిరెడ్డి,చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్,చీరాల తహసీల్దార్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పీఎం సూర్యఘర్ అమలు చేయాలి

పీ.ఎం. సూర్య ఘర్ పథకం అమలు పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇప్పటివరకు 78,766 దరఖాస్తులు రాగా, అందులో 1115 దరఖాస్తులు గ్రౌండింగ్ చేయగా, 736 మందికి సబ్సిడీ జమ కావడం జరిగిందన్నారు. నియోజక వర్గానికి 10 వేల లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని, అందుకనుగుణంగా మండలాల వారీగా, గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లాలో తూర్పునాయుడుపాలెం, శంఖవరం, నాగంబొట్లపాలెం, సింగరాయకొండ, బేస్తవారిపేట గ్రామాలను ప్రత్యేక గ్రామాలుగా ఎంపిక చేసి 5 గ్రామాలలో సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చేపట్టిన చర్యలు, సాధించిన పురోగతిపై ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్షించారు. ఎక్కడైనా సబ్సిడీ రిలీజ్ చేయడంలో సమస్యలు ఉంటే వెంటనే ఎల్డీఎం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్, అధికారులకు సూచించారు. క్షేత్ర స్థాయిలో అన్నీ వర్గాల ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసి అన్ని గ్రామాల్లోనూ సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సౌర విద్యుత్ వినియోగం వలన కలిగే ప్రయోజనాలను, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీని ప్రజలకు వివరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. వెండర్స్ వారిగా రిపోర్ట్ అందించాలని, వెండర్స్ అందరూ వారికి కేటాయించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. ఈ పథకం అమలులో ప్రతిరోజు పురోగతి రావాలని, రోజువారిగా సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపిసిపిడిసిఎల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిఆర్డిఏ పిడి నారాయణ, ఎల్డిఎం రమేష్, సోలార్ విద్యుత్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

బేస్తవారిపేటలో 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'ర్యాలీ



విశాలాంధ్ర - బేస్తవారిపేట : స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ - వేస్టేజ్ గురించి వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యుఎస్ డీఈ నవ కిషోర్, ఏఈ తావు నాయక్, తహశీల్దార్ ఎ. జితేంద్ర కుమార్, ఎంపీడీఓ ఏవీ రంగనాయకులు, పంచాయితీ కార్య దర్శి రామకృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని తహసీల్దార్ ఎల్ లక్ష్మీనా రాయణ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం గురించి తెలియజేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రతిజ్ఞను తోటి ఉద్యోగులతో చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లలో పనికిరాని పాడైపోయిన ఎల్రక్టానిక్ వస్తువులను ప్రభుత్వం కొనుగోలు చేసి వారికి అందుకు సంబంధించిన నగదును అందజేయడం జరుగుతుందన్నారు. ఎల్రక్టానిక్ వస్తువులు భూమిలో కలిసిపోయి వాటి ద్వారా భూమి సారవంతం తగ్గిపోతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు మీ దగ్గర నిరుపయో గంగా ఉన్న ఎల్రక్టానిక్ వస్తువులను సచివాల యాన్ని సంప్రదించి వారికి అందజేసి రసీదులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆర్ శ్రీకాంత్, ఆర్ ఐ పి వి ఎస్ ఆర్ మూర్తి, సీనియర్ అసిస్టెంట్ పోగులు శేషగిరిరావు, జూనియర్ అసిస్టెంట్ వాటుపల్లి కృష్ణ ప్రసాద్, సర్వేయర్ సిహెచ్ కోటంరాజు, వీఆర్వోలు రాఘవరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అయ్యప్ప రెడ్డి, చల్లా బ్రహ్మ తేజ, దయానందం, నాగేశ్వరరావు, గురవయ్య, కోటయ్య, పెద్దన్న, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టం రద్దుపై ర్యాలీ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలోని సంతమాగులూరు వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేయాలని కోరుతూ శనివారం ర్యాలీ నిర్వ హించారు. మండలంలోని పుట్టవారిపాలెంలో గ్రామం నుండి సంతమాగులూరు వరకు ముస్లిం జేఏసీ శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ముస్తఫా మాట్లాడుతూ రాజ్యాంగ విలువలకు విరుద్ధమైందని అణిచే విధంగా రూపొందించా రన్నారు.రాజ్యాంగం ప్రసాదించిన ఆర్టికల్ 25 నుండి 28కి వ్యతిరేకంగా సవరణ చట్టం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు,మండల సహాయ కార్యదర్శి ఖాదర్ బాషా,కార్మిక సంఘం నాయకులు మేకల రమణయ్య,కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఓ.శ్రీనివాసరావు,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నాగయ్య,భారత కమ్యూనిస్టు పార్టీ ఐక్య పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్ మొయిద్దీన్ భాష,ఏల్చూరి ఎంపిటిసి కాదన్ షఫీ,ఆర్టీసీ డ్రైవర్ ముస్తఫా,మొహిద్దీన్ భాష,షేక్ అబూబకర్ ఖలీల్ భాషా, భాష పాత మాగు లూరు మౌలాలి,కాలేషా, వలి పాల్గొన్నారు.

స్వచ్ఛ్ బాపట్లగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 23వ వార్డు వివేకానంద కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ర్యాలీతో ప్రారంభించారు. 23 వ వార్డు పరిధిలో వీధులలో వృద్ధాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ కొనసాగించారు. అనంతరం పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి అధ్యక్షత వహించిన బహిరంగ సభలో వేగేశన మాట్లాడుతూ పట్టణాన్ని ఆరోగ్య తీర్చిదిద్దుకోవడానికి ప్రతి ఒక్కరూ కూడా సమిష్టిగా కృషి చేయాలన్నారు. పర్యావరణానికి, ప్రజలకు జంతువులకు కూడా హాని తల పెడుతున్న అతి పెద్ద సమస్య ప్లాస్టిక్ భూతాన్ని ప్రతి ఒక్కరం కూడా స్వచ్ఛందంగా నిషేధిద్దామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పనికిరాని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పురపాలక సంఘంకు అందజేయడం ద్వారా పురపాలక సంఘం వారు వాటిని ఆర్ఆర్ఆర్ రెడ్యూస్, రియూస్, రీసైకిల్,సురక్షితంగా చేయడానికి తరలిస్తారన్నారు. ఎన్నడూ లేని విధంగా పురపాలక సంఘ పరిధిలో ఉన్న అన్ని పార్కులను సుందరకరించామన్నారు.పట్టణ అభివృద్ధికి, పట్టణ సుందరీకరణకు అందరం కలిసి కృషి చేద్దామని హితవు పలికారు. 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను పన్నుల వసూళ్లలో 95 శాతం అధిగమించేందుకు కృషిచేసిన కమిషనర్‌ని, రెవెన్యూ విభాగ సిబ్బందిని పురపాలక సంఘ సిబ్బందిని సచివాలయ సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ వారు అందజేసిన చేతి గ్లౌజులను, మాస్కులను పారిశుద్య కార్మికులకు అందజేశారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ సలగల రాజశేఖర బాబు రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా,తహశీల్దారు షేక్.సలీమా , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భారీ పేలుడు సామగ్రి లభ్యం

మొదటి పేజీ తరువాయి

అసలేం జరిగిందంటే...

మార్టూరు మండలానికి చెందిన సీనియర్ నేత ఫ్యాక్టరీ మాఫియాకు అండగా మారిందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత మూడు నెలల క్రితం టన్నులకొద్దీ గంజాయి సైతం విక్రయిస్తూ పట్టుబడినట్టు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో కొద్దికాలంగా నిఘా విభాగం నిగా పెట్టడంతో అక్రమ పేలుడు సామాగ్రి విషయం తేట తెల్లమైంది. నిఘా విభాగం బాపట్ల జిల్లా ఎస్పీకి సమాచారం అందించడంతో ఎస్పీ పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఒక్కసారిగా పోలీసులు ఫ్యాక్టరీ గోడౌను నివాసంపై తనిఖీలు ప్రారంభించడంతో టన్నులకొద్దీ పేలుడు సామాగ్రి లభించింది. గ్రానైట్ వ్యాపారం ముసుగులో మార్టూరు మండలానికి చెందిన వైసిపి నేత పేలుడు పదార్థాల రవాణా కొనసాగిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతల కనుసనల్లో జరుగుతున్న అక్రమ వ్యాపారాలు దందాలో కీలకంగా మాజీ మంత్రి ఉన్నారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

మాజీ మంత్రితో సంబంధాలు....!

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మైనింగ్ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న నెల్లూరు జిల్లాకు చెందిన వైసిపి మాజీమంత్రి మార్టూరు కు చెందిన వైసిపి సీనియర్ నేత హనుమంతరావుకు సంబంధాలు ఉన్నాయని అనుమానం వ్యక్తం అవుతుంది. మాజీ మంత్రి సంబంధాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

పరారీలో వైసీపీ నేతలు....

పేలుడు దంపు స్వాధీనం కావడంతో ప్రధాన సూత్రధారి పాత్రధారి వైసిపి నేతలతో పాటు పలువురు మండల నేతలు పరారయ్యారు. పోలీసులు తనిఖీలు సమాచారంతో మండలానికి చెందిన మరికొంతమంది నేతలు గ్రామం విడిచి పరారైనట్లు తెలుస్తుంది. ఇప్పటికే పనులుకొద్ది జిలటన్ స్టిక్స్ పేలుడు సామాగ్రి లభించడం, కీలక సమాచారం లభించడంతో వారు పరారైనట్లు తెలుస్తుంది. హనుమంతరావు పై గతంలో పలు కేసుల్లో ప్రధాన ముద్దాయిగా ఉన్నాడు. 2023లో వినుకొండ వద్ద పేలుడు సామాగ్రి బ్లాస్ట్ అయింది. ఆ సంఘటనలో హనుమంతరావు సోదరుడు కుమారుడు దాసం ఆంజనేయులు ప్రధాన నిందితుడుగా ఉన్నాడు. అలాగే గత పంచాయతీ ఎన్నికల సమయంలో బల్లికురవలో బ్లాస్టింగ్ మెటీరియల్ ఓ వ్యక్తి మరణించాడు. ఆ కేసులో సైతం హనుమంతరావు ప్రధాన నిందితుడు. వైసిపి అధికారం అడ్డం పెట్టుకొని పలుకేసుల్లో నిందితుడిగా ఉన్న హనుమంతరావు బయటపడుతున్నాడు.

గోప్యంగా పూర్తి సమాచారం ...

పోలీసుల తనిఖీలో కీలక సమాచారాలు వెలుగులకు వచ్చినట్టు తెలుస్తుంది. అయితే పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం అందజేస్తున్నారు. అయితే ఎలాంటి వివరాలు బయటకు రానివ్వకుండా ఉదయం నుంచి రాత్రి వరకు తనిఖీలు చేస్తూనే ఉన్నారు. అయితే పర్చూరు నియోజకవర్గ మార్టూరు మండలంలో పేలుడు సామాగ్రి లభ్యం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు పరిహారం చెల్లించేందుకు చర్యలు

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : ఇటీవల గిద్దలూరు మండలం బురుజుపల్లె గ్రామంలో కురిసిన గాలి వానలతో అరటి తోట తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి టీడీపీ గిద్దలూరు మండల అధ్యక్షులు మార్తల సుబ్బారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఓబులరెడ్డితో కలిసి నష్టపోయిన రైతు షేక్ మాదార్ వలి తోటను శనివారం సందర్శించారు. రైతు షేక్ మాదార్ వలి మాట్లాడుతూ అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన అరటి తోట గాలి వానకు దెబ్బతినడంతో సుమారు రూ. 3 లక్షల నష్టం వాటిల్లిందని వాపోయారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులను పిలిచి మాట్లాడారు. రైతుకు తక్షణ పంట నష్ట పరిహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. అదే సమయంలో ఈ విషయంలో కలెక్టర్‌తో మాట్లాడి పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులకు కూటమి ప్రభుత్వం పూర్తిగా అండగా నిలుస్తుందని, ఎప్పటిక ప్పుడు సమస్యల పరిష్కారానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. గిద్దలూరు తహసీల్దార్ అంజనేయరెడ్డి, ఏడీఏ బాలాజీ నాయక్, ఎంపీడీఓ రమణారెడ్డి, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

చెంచు గిరిజనులకు ఉపాధి హామీ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు మండలంలోని కొమరోలు సచివాలయంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట శివప్రసాద్ ఆదేశాల మేరకు 51 చెంచు గిరిజనుల కుటుంబాలకు గురువారం ఉపాధి హామీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ఏపీవో మధుసూదనరావు మాట్లాడుతూ చెంచు గిరిజనులందరికీ ఉపాధి హామీ పనులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ కూలీని రూ.307 అందిస్తు న్నట్లు చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక్కో కుటుంబానికి 150 ఉపాధి పని దినాలను కల్పిస్తున్నామన్నారు. కొత్తగా జాబ్కార్డులు కావాలంటే ఆధార్కార్డు, బ్యాంక్ అకౌంట్లను తీసుకొని అప్లికేషన్ మీద సంతకం పెట్టి తనకు పంపాలన్నారు. వెంటనే జాబ్కార్డులు అందిస్తామని పంచాయతీ కార్యదర్శి అనూష చెప్పారు. కొమరోలు లోని 11 కుటుంబాలు హౌసింగ్ స్కీం తరపున 90 రోజుల పని దినాలకు వేతనం కల్పిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బందితో పాటు చెంచు గిరిజనులు పాల్గొన్నారు.

గిద్దలూరు సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని అర్బన్ కాలనీలో శనివారం పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 11 ద్విచక్ర వాహనాలను స్వాధీన పరచుకున్నారు. అనంతరం పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. అర్బన్ సీఐ సురేష్, రూరల్ సీఐ రామకోటయ్య, గిద్దలూరు ,రాచర్ల, కొమరోలు ఎస్సై లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు ఉపేక్షించం

విశాలాంధ్ర-వెలిగండ్ల: మండలం బల్లవరం పంచాయతీ నరసమంబపురం గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ ఏపిఓ శ్రీనివాస్ నాయక్ తో కలిసి శనివారం పరిశీలించారు ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని మస్టర్లలో ఎటువంటి అవినీతి జరగకూడదని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. అనంతరం పంచాయతీలో నిర్మిస్తున్న నీటి తొట్లను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్ నాయక్ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

సుందరయ్యకాలనీలో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : దోర్నాల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చింతల, దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని దోర్నాల సచివాలయంలోని సుందరయ్య కాలనీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు జిల్లా మలేరియా అధికారి నరేద్ర మధుసూదనరావు ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. దోర్నాల సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్. రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, నాగలక్ష్మి,యం. యల్. హెచ్.పి. సౌజన్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-దుగ్గిరాల: మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు టీడీపీ సభ్య త్వం ఐడి కార్డులను దుగ్గిరాల టీడీపీ ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఎస్సీ కాలనీ పరిధిలో సభ్యత్వం చేసుకున్న కార్యకర్తల ఇంటికి వెళ్లి కార్డులు పంపిణీ చేశారు. టీడీపీ సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను కార్యకర్త లకు వివరించారు. ఈ సందర్భంగా తెలుగు యువత నాయకులు మాట్లా డుతూ గతంలో టీడీపీ కార్యకర్తకు రెండు లక్షల ఉండే భీమా ఇప్పుడు 5 లక్షలకు పెరిగిందన్నారు. రాష్ట్రంలో సభ్యత్వ నమోదులో మంగళగిరి నియో జకవర్గం 8వ స్థానంలో నిలిచిందని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ఆవిర్భవించిన టీడీపీ అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వ ర్యంలో ఒక పక్క పార్టీ బలోపేతం కావటంతో పాటు మరో పక్క రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంద న్నారు. ఈ కార్యక్రమంలో 272 వ బూత్ ఇన్చార్జ్ టీడీపీ నాయకులు తెలుగు యువత నక్క చిరంజీవి, దాసరి బాబురావు, పేర్ల వంశి, నాయుడు శశిధర్, కంచర్ల గోపాల్, యం ప్రవీణ్, కె రాము, సందీప్ పాల్గొన్నారు.

వెలిగండ్లలో 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'

విశాలాంధ్ర-వెలిగండ్ల : రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నెలలో మూడవ శనివారం నాడు "స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పరిసరాలను శుభ్ర పరిచి స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం గురించి వివరించడం జరిగింది అనంతరం సచివాలయ సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, మండల పరిషత్ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ షేక్ ఖాదర్ బాషా, కంప్యూటర్ ఆపరేటర్లు శేఖర్, మహతి, కోటేశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి కృష్ణారెడ్డి పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రభుత్వ లక్ష్యం:ఎంపీడీవో

విశాలాంధ్ర-పామూరు రూరల్ : దేశంలోనే అత్యంత పరిశుభ్రత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతినెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించ నునట్లు ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య అన్నారు. వ్యర్థాల ప్రత్యేక నిర్వహణలో భాగంగా పట్టణంలోని పంచాయతీ కార్యాలయం నుండి మమ్మీ డాడీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధికారులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ కార్యదర్శి జి అరవిందరెడ్డి, ఎంపీటీసీ టిడిపి నాయకులు, బొల్లా నరసింహారావు చౌదరి, పందిటిహరీష్, ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, కొలిశెట్టి వెంకటరమణయ్య, ఇర్రి కోటిరెడ్డి, పిడుగు శీను, ఓగూరి ఏడుకొండలు, లక్ష్మీనారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు, సచివాలయం,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రన్ ఫర్ జీసస్ ర్యాలీ

విశాలాంధ్ర-బేస్తవారపేట : గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకొని శనివారం బేస్తవారిపేటలో రన్ ఫర్ జీసస్ కోఆర్డినేటర్ తోటకూరి పీటర్ ఆధ్వర్యంలో స్థానిక సెంటినరి తెలుగు బాప్టిస్టు చర్చి నుండి గొట్టిముక్కల క్రైస్తవ ప్రార్థన మందిరం వరకు రన్ ఫర్ జీసస్ ర్యాలీని నిర్వ హించారు. ఈ సందర్భంగా పీటర్ మాట్లాడుతూ యేసు క్రీస్తు మరణాన్ని జయించి తిరిగి పునరుద్దానమును చాటి చెప్పడమే ఈ రన్ ఫర్ జీసస్ సాద్యశ్యమని అన్నారు. పాస్టర్ మహేష్ బాబు, ఫాదర్ జాన్ రంగయ్య, డాక్టర్ వేశపోగు బాలు, పాస్టర్ సామ్యేల్ రామచంద్ర, గొట్టం ప్రభాకర్, చల్లగాలి విక్టర్, షాలేం రాజు, క్రైస్తవ సోదరులు పాస్టర్లు, మహిళలు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జులు అధికారులే....

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు మండలంలో 10 నెలలుగా తహశీల్దారు మొదలు అటెండర్ వరకు ఇన్‌ఛార్జిలతో విధులు నిర్వ హిస్తున్నారు. గతంలో ఇక్కడ తహశీల్దారుగా పనిచేసిన నయీం మహమ్మద్ గత నవంబర్లో దీర్ఘకాలిక సెలవు పెట్టి వెళ్లారు. ఆయన స్థానంలో యర్రగొండపాలెం తహశీల్దారు బాల కిశోర్ను పుల్లలచెరువు ఇన్‌ఛార్జిగా నియమించారు. యర్రగొండపాలెంలో ఓ భూమి వివాదంలో కలెక్టర్ ఆయనను సస్పెండ్ చేశారు. అనంతరం మార్కా పురం తహశీల్దారును ఇన్‌ఛార్జిగా నియమించారు. ఆయన పుల్లలచెరువు కార్యాలయానికి వచ్చిన దాఖలాలు లేవని ప్రజలు చర్చించుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 డిసెంబర్ 8 మండల ప్రజా పరిషత్ కార్యాలయము. పల్లలచెరువు నుంచి 2025 జనవరి 8 వరకూ రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అయినప్పటికీ తమ అర్జీలు పరిష్కరించిన దాఖలు లేవని ప్రజలు రెవెన్యూ శాఖపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈనెల 9న టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుల్లలచెరువులో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలపై సుమారు 200 అర్జీలు ఇచ్చారు. రెవెన్యూ సదస్సులో అర్జీలు ఇచ్చిన నాలుగు నెలలు కావస్తున్న అతీగతి లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ నెల 8న ఎంపీడీవో వసంతరావు నాయక్ దీర్ఘకాలిక సెలవు పెట్టి వెళ్లిపోయారు. యర్రగొండపాలెం ఎంపీడీవో బండారు శ్రీనివాసులు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగి ంచారు. మండలంలోని ముఖ్య అధికారులందరూ వరుస సెలవులపై వెళ్లడం, ఇన్‌ఛార్జి అధికారులు అందుబాటులో లేకపోవడం ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి రెగ్యులర్ అధికారులను నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

ఉత్తమ పౌరులుగా ఎదగాలి:డిప్యూటీ డీఈవో

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్కౌట్ విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఒంగోలు ఉప విద్యా శాఖాధికారి ఎ చంద్ర మౌళీశ్వర్ పేర్కొన్నారు. మండలంలోని పేర్నమిట్ట బివి సుబ్బయ్య హైస్కూల్ ప్రాంగణం నందు తన్నీరు బాలాజీ ఆధ్వర్యంలో శనివారం జరుగుతున్న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా చంద్రమౌళీశ్వర్ మాట్లాతూ విద్యార్థుల్లో దేశభక్తిని సేవాగుణాన్ని పెంపొందించి ఉత్తమ పౌరులుగా చేయడంలో స్కౌట్ శిక్షణ ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంఈఓ 2 దగ్గుమాటి వెంకారెడ్డి మాట్లాడుతూ స్కౌట్స్‌కు విద్యా ఉద్యోగాలలో ప్రభుత్వం రిజర్వేషన్ కల్పించిందని కావున విద్యార్థులు రాష్ట్రపతి పురస్కార్ వరకు ఎదగాలని సూచించారు. జిల్లా స్కౌట్స్ కార్యదర్శి తన్నీరు బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో 36 పీఎం శ్రీ స్కూలనుండి నలుగురు చొప్పున స్కౌట్ విద్యార్థులకు రెసిడెన్షియల్ విధానంలో 5 రోజులు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. గత మాసంలో 150 మంది బాలికలకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్సు లీడర్ శ్రీ నాగిరెడ్డి అసిస్టెంట్ కోర్సు లీడర్ వెంకటరెడ్డి శేషారావు ఉప్పలపాడు ప్రధానోపాధ్యాయులు వెంకట్ రావు స్కూల్ ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి లక్ష్మారెడ్డి జిల్లాలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన స్కౌట్ మాస్టర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్త

విశాలాంధ్ర -వెలిగండ్ల:వేసవి సెలవుల్లో విద్యార్థులు బావులు, చెరువుల వద్దకు తల్లిదండ్రులకు తెలియకుండా వెళ్లకూడదని ఎస్ఐ జి.కృష్ణ పావని సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూరిభా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో చేదోడువాదోడుగా ఉండాలన్నారు. సోషల్ మీడియా, ఆన్‌లైన్ వీడియో గేములకు దూరంగా ఉంచాలన్నారు. వేసవి సెలవులలో ఇంటికి వెళ్లినప్పుడు అపరిచిత వ్యక్తులతో (గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్) విషయంలో జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు తెలిపారు. ఈత రాని వాళ్లు చెరువుల వద్ద వెళ్లవద్దని సూచించారు. విద్యార్థినులకు షీ టీమ్ గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, ఏఎస్ఐ షేక్ జిలాని భాష, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సమక్షంలోనే రీసర్వే చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతుల సమక్షంలోనే భూములను రీ సర్వే చేయాలని తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రీసర్వేపై వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ భూములను సర్వే చేయాలన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రస్ట్ సిస్టం ద్వారా వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. అర్జీల వివరాలను రికార్డు లలో నమోదు చేయాలన్నారు. భూములను రీ సర్వే చేసే సమయంలో రైతుల సలహాలు సూచనలు తీసుకొని ఎవ్వరికి ఎటువంటి అనుమానాలు లేకుండా సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఆర్ శ్రీకాంత్, ఆర్ ఐ పీవీ ఎస్ ఆర్ మూర్తి, మండల సర్వేయర్ సిహెచ్ కోటంరాజు, సీనియర్ అసిస్టెంట్ పోగుల శేషగిరిరావు, జూనియర్ అసిస్టెంట్ వాటుపల్లి కృష్ణ ప్రసాద్, వీఆర్వోలు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టు సచివాలయంలో ఏర్పాటు చేసిన మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు తమ కాళ్ళ మీద నిలబడి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత వైసిపి పాలనలో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన ఉద్యోగస్తులకు జీతాలు పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తుంటే వైసీపీ ప్రభుత్వం చూసి ఓర్వలేకపోతుందన్నారు. రానున్న రోజుల్లో మండలంలో రిలయన్స్ కంపెనీల ద్వారా రెండు బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ ప్లాంట్లు ఏర్పాటు చేయడం వలన 2000 మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని 2000 కుటుంబాలకు పైగా జీవనోపాధి దొరుకుతుందన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి త్వరలో వినిపించండి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ సమావే ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన గొట్లగట్టు సర్పంచ్ తెలుగు యువత నాయకుడు పెరికేసుకుదేవ్ బూన్ మాట్లాడుతూ కుట్టు మిషన్ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాటిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి వెలుగొండ ఆలయ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి మాజీ అధ్యక్షులు కనకం నరసింహారావు, పరిటాల సుబ్బయ్య మాజీ ఉప సర్పంచి తిరుపతయ్య తిరుపతయ్య కే సాల్మన్ భీమాంజనేయరెడ్డి, ఎంపీడీవో డి ఈశ్వరమ్మ తాసిల్దార్ సురేష్ ఈఓఆర్డి శ్రీదేవి పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానాయుడు సచివాలయ సిబ్బంది,టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంగోలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిపై కేసు నమోదు

◆ ఎమ్మెల్యే సీటు ఇప్పిస్తానంటూ రూ. 10 లక్షలు తీసుకున్నట్లు ఆరోపించిన దొడ్డవరం సర్పంచ్

◆కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సైతం లేఖ

విశాలాంధ్ర -ఒంగోలు: కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నగర అధ్యక్షురాలు తురకపల్లి నాగలక్ష్మి పై ఒంగోలులో పోలీసులు కేసు నమోదు చేశారు. తనకు ఎమ్మెల్యే సీటు ఇప్పిస్తానంటూ తన వద్ద నుండి రూ. 10 లక్షల మేర లంచం తీసుకున్నట్లు ఆరోపిస్తూ దొడ్డవరం సర్పంచ్ పూనూరి సుబ్బారావు సాక్ష్యాధారాలతో సహ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నాగలక్ష్మి పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో తనకు కాంగ్రెస్ పార్టీ తరపున సంతనూతలపాడు ఎమ్మెల్యే సీటు ఇప్పిస్తానని తన వద్ద నుండి రూ. 10 లక్షల రూపాయలను ఫోన్ పే ద్వారా, నగర రూపంలో తీసుకున్నట్లు సుబ్బారావు తెలిపారు. తనకు రాష్ట్ర అగ్ర నాయకత్వంతో పాటు, ఢిల్లీ పెద్దలు కూడా బాగా తెలుసని, సీట్ ఇప్పించే బాధ్యత తనదే అని తెలుపుతూ నాగలక్ష్మి తన వద్ద నుండి నగదు తీసుకున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అగ్రనాయకత్వానికి కూడా ఫిర్యాదు చేసినట్లు సుబ్బారావు తెలిపారు. అయితే తురకపల్లి నాగలక్ష్మి గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం నుండి అభ్యర్థిగా పోటీ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థిగా ముందుగా బిఆర్ గౌస్ ను ప్రకటించారు. అయితే అనూహ్యంగా నాగలక్ష్మి రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల నుండి బీఫామ్ అందుకున్నారు. నాగలక్ష్మిపై పలు ఆరోపణలు వచ్చాయి.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - బేస్తవారిపేట : బేస్తవారిపేట చేయూత మిత్ర మండలి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన ఉదయం 9 గంటలకు స్థానిక సాయిబాబా దేవాలయం సమీపంలోని ధరణి ఐటీఐ వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చేయూత మిత్ర మండలి సభ్యులు తెలిపారు. ఈ ఉచిత శిబిరంలో గుంటూరు పెదకాకానికి చెందిన శంకర కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొని ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా కంటి శుక్లాల ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి ఆసుపత్రికి చెందిన వాహనాలలో పెదకాకానికి తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరయ్యేవారు రెండు గుర్తింపు కార్డుల నకలు తీసుకురావాలని సూచించారు. వివరాలకు 9059792940, 9866537245 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఐటి ఉద్యోగుల ముఖాముఖిలో ఎమ్మెల్యే తాటిపర్తి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : హైదరాబాద్‌లోని కూకట్ పల్లి హౌసింగ్ బోర్డులో వైయస్సార్సీపీ ఐటీ వింగ్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం, త్రిపురాంతకం మండలానికి సంబందించిన ఐటి ఉద్యోగుల ముఖాముఖి కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి త్రిపురాంతకం మండలానికి చెందిన 200 మంది ఐటి ఉద్యోగులు హాజరయ్యారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను విస్తృతంగా ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలి అనే అంశంతో పాటు యర్రగొండపాలెం నియోజకవర్గ గ్రామాల్లో సౌకర్యాల కోసం ప్రభుత్వాన్ని ఎలా నిలదీయాలో, యర్రగొండపాలెం అభివృద్ధి కి ఏ విధంగా భాగ్యస్వాములు కావాలో అనే పలు అంశాలపై సుదీర్ఘంగా ఐటీ ఉద్యోగులతో కలిసి చర్చించారు. పేదవాడికి 99 రూపాయలకే క్వాటర్ మద్యాన్ని అందిస్తున్న ప్రభుత్వం పెత్తం దార్లకు మాత్రం 99 పైసలకే ఎకరం భూమిని కట్టపెడుతుందనే అంశాలపై యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చర్చించారు. ఈకార్యక్రమంలో వైసీపీ జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు దొండేటి నాగేశ్వర్ రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గం ఐటీ విభాగం అధ్యక్షులు దుద్యాల రామ క్రిష్ణా రెడ్డి, ఐటి ఉద్యోగులు పాల్గొన్నారు.

సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి వేడుకలు యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ నాయకులు మాట్లాడుతూ రైతు సమస్యల మీద శ్రీకాకుళం నుండి మద్రాస్ వరకు పాదయాత్ర చేశాడని వారు తెలిపారు. స్వతంత్రం కోసం ముందుండి పోరాడిన నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న అని వారు కొనియాడారు. నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్ల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తాసిల్దార్ ఆవుల సురేష్ ఆధ్వర్యంలో వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వీఆర్వోలు అధికారులు గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త పొడి చెత్త ,చెత్త సంపద కేంద్రాలకు తరలించేలా అవగాహన కల్పించాలన్నారు. అంతే కాకుండా అందరూ మొక్కలు పెంచి వాటిని సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్

వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత

విశాలాంధ్ర - చీరాల రూరల్ : పరిశుభ్రతకే ప్రథమ ప్రాధాన్యత అని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వేటపాలెం మండలం అక్కాయ పాలెం పంచా యతీ రామాపురం గ్రామ సముద్ర తీరంలో బీచ్ క్లీనింగ్ నిర్వహిం చారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగా హన కల్పించేందుకు గ్రామంలోని ఆంజనేయ స్వామి వారి విగ్రహం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే జండా ఊపి ప్రారంభి ంచిన ఈ ర్యాలీలో పర్యావరణ పరిరక్షణ,పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై నినాదాలు చేస్తూ ప్రజలు ముం దుకు కదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచడం వలన ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. కార్యక్రమ లో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి విజయమ్మ, డ్వామా పిడి విజయలక్ష్మి, చీరాల ఆర్‌డీఓ టి.చంద్రశేఖర్ నాయుడు, తహశీల్దార్లు కె.గోపికృష్ణ, పార్వతి, మునిసిపల్ ఏఈ రవికుమార్, చీరాల, వేటపాలెం మండలాలలోని అధికారులు, మునిసిపల్, మెప్మా, పారిశుధ్య కార్మికులు, విద్యార్థులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - పర్చూరు : మే 10వ తారీకు జరిగే జాతీయ లోక్ అదాల త్‌ను విజయ వంతం చేయాలని జూనియర్ సివిల్ జడ్జి శాంతి పోలీస్ అధికారులకు సూచిం చారు. స్థానిక కోర్టు సముదాయంలోని కార్యాలయంలో శనివారం కోర్టు పరిధిలోని పర్చూరు, యద్దనపూడి, ఇంకొల్లు, కారంచేడు మండలాలలోని పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులలో చొరవ తీసుకొని రాజీమార్గంపై తక్షదారులకు అవగాహన కలిగించాలని తెలిపారు.సాధ్యమైనంత వరకు ఎక్కువ కేసులు రాజీపడే విధంగా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో పర్చూరు ఎస్సై మాల్యాద్రి, కారంచేడు, ఇంకొల్లు ఏఎస్ఐలు, పర్చూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ, కోర్టు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వద్దు

విశాలాంధ్ర-అద్దంకి : పారిశుధ్య విషయం లో నిర్లక్ష్యం వహించవద్దని ఎంపీడీవో బి.సిం గయ్య సచివాలయ ఉద్యోగులకు సూచించా రు. శనివారం మండలంలోని సింగర కొండ పాలెం సచివాలయంలో స్వచ్ఛ ఆంధ్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో రోడ్లవెంట ఉన్న పేడదిబ్బలను, రోడ్లు డ్రైనేజీలను శుభ్రపరచి గ్రామాన్ని పరి శుభ్ర వాతావరణంలో ఉంచేందుకు సచివాలయ ఉద్యోగులు శానిటేషన్ సిబ్బ ంది కృషిచేయాలన్నారు. పారిశుధ్యంపై అవగాహన కల్పించాలన్నారు.

భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలి

విశాలాంధ్ర - బాపట్ల : భావితరాలకు మంచి పర్యా వర ణాన్ని అందించాలని కలెక్టరేట్ ఏవో సీతారత్నం తెలిపారు.కలెక్టరేట్‌లో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.మన చుట్టూ పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పేరుతో పరిశు భ్రత కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వ్యర్థాలు, పిచ్చి మొక్కలను తొలగించాలని ఆమె చెప్పారు. కలెక్టరేట్ పర్యవేక్షకులు షేక్ షఫీ, సతీష్, సంధ్యశ్రీ, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల ఉద్యోగులంతా పాల్గొన్నారు.

బ్రాహ్మణులను కించ పరిచే వ్యాఖ్యలు తగదు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ప్రముఖ బాలీవుడ్ దర్శక నిర్మాత అనురాగ్ కశ్యప్ బ్రాహ్మణ సామాజికవర్గం వారిని కించ పరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని క్షీరపురి బ్రాహ్మణ పరిషత్ సభ్యులు అన్నారు.సమాజ హితం కోసం,శాంతి సామరస్యం అభివృద్ధి చెందాలని నిత్యం పరితపించే బ్రాహ్మణులపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు.బ్రాహ్మణ సామాజికవర్గంపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు తెలపాలన్నారు. లేకుంటే బ్రాహ్మణ సంఘటిత శక్తిని చూపిస్తామని,ఆయన నిర్మించే సినిమాలను బహిష్కరిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బండా లక్ష్మీప్రసాద్,మంత్రిప్రగడ ఆంజనేయ శర్మ,అప్పాజోస్యుల నారాయణ,శనగవరపు నాగమల్లేశ్వర శర్మ,కళ్యాణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె పురపాలక సంఘ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి,ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఏప్రిల్ 30వ తేదీలోగా ముందస్తుగా చెల్లించి 5 శాతం రాయితీ పొందవచ్చని మునిసి పల్ కమిషనర్ కే.సాంబశివరావు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సెలవు దినములలో కూడా మున్సిపల్ ఆఫీసులో ప్రత్యేక కౌంటర్ ద్వారా ట్యాక్స్‌లు చెల్లించవచ్చని ప్రజలు అవకాశాన్ని వినియోగించు కుని సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించవలసిందిగా కమిషనర్ కోరారు.ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని సకాలంలో మున్సిపల్ టాక్స్‌లు చెల్లించాలని కమిషనర్ కోరారు.

సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి ఎమ్మెల్యే నివాళులు

విశాలాంధ్ర - బాపట్ల : సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని చీల్ రోడ్ సెంటర్లో ఉన్న వారి విగ్రహానికి ఎమ్మెల్యే వేగేశన నరేం ద్రవర్మ పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి, బాపుడా చైర్మన్ చిలకల రాజశేఖర్ బాబు, నియోజకవర్గ సమన్వయకర్త నామల వెంకట శివన్నారాయణ,బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ర్యాలీ

విశాలాంధ్ర-యద్దనపూడి : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్పెషల్ ఆఫీసర్ ప్రకాష్‌రావు, ఎంపీడీవో పిటివి కృష్ణా అన్నారు.స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా మండలంలోని గన్నవరం, పూనూరు, యద్దనపూడి, ఇంజనంపాడు, అనంతవరం తదితర గ్రామాలలో పారిశుధ్యంపై ర్యాలీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు పారిశుధ్య ప్రత్యేక చర్యలు చేపట్టాలని తమ పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచు కోవాలని, ఇళ్లల్లో వాడుకలో లేని నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను పంచాయతీ వారికి అందజేయాలన్నారు. గ్రామ సచివాలయాలు పంచా యతీల ఆవరణలో పలు రకాల మొక్కలను నాటాలన్నారు.ఈ కార్యక్రమంలో నల్లపనేను రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారకరామారావు, రాయపాటి సీతయ్య, వజ్జా సుబ్బరామయ్య, కోయ సతీష్,కొరిటాల వంశీకృష్ణ, కోయ శరత్ బాబు, కర్లపూడి నారాయణస్వామి, సింగ్ చంద్రశేఖర్, దొడ్డఅప్పా రావు, దొడ్డ మహి శ్రీనివాస్, వంకాయలపాటి సుబ్బారావు, సాదినేని సుధీర్ పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర - అద్దంకి : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో అగ్ని మాపక అధికారులు వారోత్సవాల నిర్వహించారు.అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్యులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. హాస్పటల్లో డ్రై కెమికల్ పౌడర్, కార్బన్డయాక్సైడ్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ జి.వెంకటరావు, అగ్నిమాపక శాఖ అధికారులు, డాక్టర్ శరత్ కుమార్, డాక్టర్ వాహిలా చౌదరి, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - బాపట్ల : పర్యావరణాన్ని పరిరక్షిం చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సమాచార పౌర సంబం ధాల శాఖ అధికారి కె. సుభాషిణి తెలిపారు. స్థానిక జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం జరిగింది. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని అధికారులు, ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మన ఆరోగ్యం పదిలమని చెప్పారు. కాలుష్య నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ప్రజలలో బాధ్యతను పెంచడానికి స్వచ్ఛత కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో చేపడుతుందన్నారు. సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్.కృష్ణమోహన్, సీనియర్ అసిస్టెంట్ పద్మావతి, ఇందిరా, శివ, అంజమ్మ సుబ్బారావు దేవ కుమారి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన

విశాలాంధ్ర - రేపల్లె : అగ్ని ప్రమాదాల వల్ల కలిగే నష్టాలు, ప్రమా దాలపై రేపల్లె పట్టణ ంలోని వైష్ణవి నర్సింగ్ హోమ్‌లో అగ్ని ప్రమా దాల నివారణపై వైద్యశాలల్లో పనిచేస్తున్న వైద్యులు, నర్సులు, వర్కర్లకు అగ్నిమాపక శాఖ అధికారి వై.సాంబశివరావు అవగాహన కల్పించారు. రాష్ట్ర విపత్తు స్పందన అగ్ని మాపక సేవల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా శనివారం ఆరోవ రోజుకు చేరింది.ప్రధాన రహదా రుల వద్ద కరపత్రములు పంపిణీ చేస్తూ అగ్నిమాపక సిబ్బంది నీటితో అగ్ని ప్రమాదాలను నివారించే చర్యలుపై అవగాహన కల్పిస్తూ డెమో నిర్వహించారు. డాక్టర్ ఏవి సుబ్బారావు, జూనియర్ డాక్టర్లు, నర్సులు, వర్కర్లు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర, స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-పర్చూరు : ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కో వాలని ఎంపీడీవో వి.ప్రద్యుమ్న కుమార్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రమైన పర్చూరులో పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, అధికారులు పాల్గొని పారిశుధ్యంపై ప్రజలకు అవగా హన కల్పించారు. స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తారని చెప్పారు.ఈ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా ఆయా పంచా యతీలు ఏర్పాటు చేసిన స్థలంలో పడవేయాలని సూచించారు. ఈ-వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం జరుగు తుందని పేర్కొన్నారు. కార్యాలయంలో, ఇళ్లల్లో పాడైపోయిన సెల్ ఫోన్లు గాని కంప్యూటర్ పరికరాలకు సంబంధించిన వస్తువు లను ఎక్కడపడితే అక్కడ పడవేయ వద్దని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లా అంజమ్మ, పంచాయతీ కార్యదర్శి ఆళ్ల మస్తాన్ రావు, ఏపి ఎం రామకృష్ణ, ఏపీవో రమేష్,పంచాయతీ సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర - అద్దంకి : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర పట్టణ ప్రజలకు సూచించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు పారిశుధ్య కార్యక్రమాల నిర్వహ ణలో మున్సిపాలిటీకి సహకారం అందించాలన్నారు. ఇళ్లల్లో వాడుకలో లేని నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను మున్సిపాలిటీ సిబ్బందికి అందజే యాలన్నారు. కార్యాలయ ఆవరణలో పలు రకాల మొక్కలను నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

– జెడ్పీటీసీ నర్రా సుబ్బయ్య

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రజలందరూ పరిశుభ్రతను పాటించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చుని జెడ్పీ టీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. శనివారం నిజాం పట్నం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో ఎన్.నాగ లక్ష్మి అధ్యక్షతన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించిన అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈఓపీఆర్డీ ఎం.రవిశంకర్, నిజాంపట్నం ఎస్ఐ కె.తిరుపతి రావు, పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాస రావు, సర్పంచ్ పోలేరమ్మ, జిల్లా బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడు పచ్చపట్ల గంగ రాజు, ఏపీఎం డి.మస్తాన్ రావు, ఎంఈఓ-2 శేషు గోపాలం, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కోదండ రామాలయంలో అన్నదానం

ప్రారంభించిన వేగేశన

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : పట్టణంలోని బెస్తపాలెంలో కోదండ రామాల యంలో శ్రీరామ నవమి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఏంఎస్ శేషుకృష్ణ, గొలపల శ్రీనివాస రావు, చాపా సోమయ్య, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పిల్లలలో పౌష్టికాహార లోపాలను గుర్తించాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పౌష్టికాహార లోపాలు ఉన్న పిల్లలకు ఊబకాయం ఇంకా పలు రకాలైన ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని సిడిపిఓ అనసూయ అన్నారు.ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాలలో భాగంగా శనివారం వెలుగు కార్యాలయంలో వేడుకల నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలలో పౌష్టికాహార లోపాలను ఎలా గుర్తించాలి,వెయ్యి రోజుల సంరక్షణ గురించి,వారి పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాల మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాల వంటకాలను తయారు చేయించి ప్రదర్శన నిర్వహించారు. తహసీల్దార్ సిహెచ్ పద్మావతి, మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని, జెడ్పిటిసి సభ్యులు మర్రివాడ పావని, ఈఓఆర్డి కేజి ఎ.శ్రీనివాసన్, ఏపిఎం త్యాగరాజు, అంగన్వాడి సూపర్వైజర్ కెవి సుబ్బమ్మ, గౌరీ, ధనలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చందోలు పంచాయతీ కార్యదర్శి సుజాత అన్నారు.మండలంలోని చందోలు గ్రామ సచివాలయంలో శని వారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంద ర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి సుజాత మాట్లాడుతూ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలందరూ పరిశుభ్రతను పాటించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని చెప్పారు. తడిచెత్త, పొడి చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకూడదని, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునీర్, ఆయుష్ శాఖ వైద్యులు షాలేనా రాణి, పశు వైద్యశాల వైద్యులు రవికుమార్, యానిమేటర్లు, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాంబోట్లపాలెం వైన్ షాపులో చోరీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రజలు ఎంత అప్రమత్తంగా ఉంటున్నప్పటికీ దొంగలు వారి చేతివాటం చూపిస్తూనే ఉన్నారు.పోలీసులు వివిధ రకాల విధులతో బిజీగా గడుపుతుండటంతో దొంగలు యదేచ్ఛగా రెచ్చిపోతూ పనులు చక్కగా పెట్టుకుంటున్నారు.శుక్రవారం రాత్రి కనకదుర్గ వైన్స్‌లో తాళాలను పగులగొట్టిన దొంగలు దుకాణంలో ఉన్న రూ.3.60 లక్షల నగదును దోచుకున్నారు.శుక్రవారం సెలవు కావడంతో గురువారం అమ్మిన సొమ్ము శుక్రవారం నగదు మొత్తం దొంగల పాలయ్యింది.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

CHANGE OF NAME

I, **SANGOJU HARIKRISHNA (new name)** previously called **SANGOJI HARIKRISHNA (old name)**, resident of 4-10-66A/21, Panduranga Swamy Street, Mahalakshmi Tree, Bapatla Town and District, Andhra Pradesh. Now Changed my name from SANGOJI HARIKRISHNA (old name) to **SANGOJU HARIKRISHNA (new name)**. Henceforth I am being called as SANGOJU HARIKRISHNA (new name) for all purposes.

ఎలక్ట్రానిక్ పరికరాలతో పర్యావరణానికి ముప్పు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మనం నిత్యం వాడే టీవీలు,సెల్ ఫోన్లు, గీజర్లు, హీటర్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు పనిచేయని వాటిని వ్యర్థాలతో కలిపి పంచాయతీ అధికారులకు ఇస్తుండటంతో వాటిని చెత్తలో కలిపి పడవేయడం ద్వారా పర్యావరణానికి ప్రమాదం వాటిల్లుతుంది పంచాయతీ కార్యనిర్వహణ అధికారి ఈవూరు విజయ్‌బాబు అన్నారు.స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌లో భాగంగా శనివారం పంచాయితీ సిబ్బందితో కలిసి పురవీదులలో తిరుగాడుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం నిత్యం ఉపయోగించే ఎలక్ట్రానిక్ పరికరాలు పాడైపోయి నప్పుడు వాటిని వేరుగా ఉంచి శానిటేషన్ సిబ్బందికి అందించాలన్నారు. ప్రతినెల రెండవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్ర ్మం కింద గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.దీనికి గ్రామ ంలో ఉన్న ప్రజలంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ దేవరకొండ వాణి పంచాయితీ సిబ్బంది పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

వేసవిలో విద్యుత్ సమస్య లేకుండా ప్రణాళిక

విశాలాంధ్ర - అద్దంకి : వేసవిలో జిల్లాలో విద్యుత్ సమస్య లేకుండా యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ గువ్వల ఆంజనేయులు తెలిపారు.శనివారం స్థానిక విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పగటిపూట తొమ్మిది గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో రైతులకు 744 ఉచిత విద్యుత్ సర్వీసులు ఇచ్చినట్లు తెలిపారు.పెండింగ్ దరఖాస్తులను జూన్ నెల చివరికి పూర్తి చేస్తామన్నారు.జిల్లాలో పంచాయితీలకు సంబంధించి రూ.2 కోట్ల 62 లక్షలు విద్యుత్ బకాయిలు ఉన్నట్లు తెలిపారు.ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని గృహ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ.ఈ మస్తాన్‌రావు, ఏవో ఫైనాన్స్ శ్రీనివాస్,డి.ఈలు దామోదర్ సురేంద్రబాబుడివిజన్ పరిధిలోని ఏఈలు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర ప్రభుత్వం మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించా లని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని శారద ఐటిఐ కళాశాల విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యర్థాలను నిర్మూలిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ ప్రతిజ్ఞ చేసి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వద్ద నుండి బేతపూడి సెంటర్లో వరకు విద్యార్థులు నినాదాలు ఇస్తూ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని నినాదాలు చేసి ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు నాగమల్లేశ్వరరావు,కళాశాల కరస్పాండెంట్ వెంకటనారా యణ, ప్రిన్సిపాల్ బి.జ్యోత్న, అధ్యాపకులు ఎం.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, ఐసీడీఎస్ సీడీపీఓ ఎం.అనసూయ,ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి సూచించారు.శనివారం నిజాంపట్నంలో నిర్వహించిన ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా 1000 రోజుల సంరక్షణ, పౌష్టికాహారం, పౌష్టికాహార లోపాలను పిల్లలలో ఎలా గుర్తించాలి,వాటిని ఏ విధంగా అధిగమించాలి అనే విషయాల గురించి ఐసీడీఎస్ సీడీపీఓ ఎం.అనసూయ అవగాహన కల్పించారు.ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలకు సక్రమంగా ఇవ్వాలని,అలాగే వారు పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని అంగన్వాడీలకు సూచించారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలు,వంటకాలు చేయించి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గర్భవతులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు, రేపల్లె నియోజకవర్గ అధ్యక్షుడు కొనికి వెంకట్రావు, ఏపీఎం డి.మస్తాన్ రావు,అంగన్వాడీ సూపర్వైజర్లు పి.ఏ.బి.ప్రసన్న, బి.జ్యోతిలక్ష్మి, డి.స్వరూప రాణి, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

రేపు ఐటిఐ కళశాలలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - చెరుకుపల్లి : టిఆర్‌సి ప్రభుత్వ ఐటిఐ కళాశాల గూడవల్లిలో సోమవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రావి శ్యాంప్రసాద్ తెలిపారు.ఈ జాబ్ మేళాకు ఎల్అండ్‌టి నిర్మాణం వారు,ఫక్స్ టెక్ సొల్యూషన్ వారు, గోదావరి ఆంధ్ర కో-ఆపరేటివ్ సొసైటీ వారు, వీల్స్ ఇండియా వారు, కాప్టన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు అభ్యర్థుల ఎంపికలో పాల్గొంటారని తెలిపారు.ఇంటర్, ఐటిఐ, డిప్లమో, బిటెక్, ఏదైనా డిగ్రీ, పీజీలు పూర్తి చేసిన వారు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సర్దార్ గౌతు లచ్చన్నకు జనసేన నాయకులు నివాళులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని చీలు రోడ్డులోని స్వాతంత్ర సమరయోధుడు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ డాక్టర్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా బాపట్ల జనసేనపార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పిట్లవానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్,బాపట్ల రూరల్ మండలం అధ్యక్షులు దాసరి ఏసుబాబు, కొక్కిరాల రాజేంద్ర,నామన శ్యామ్,పూల శ్రీనివాసరావు,నీలి శివ బ్రాహ్మం, సాయి మురళి, జహీర్ బాషా, సయ్యద్ అన్సారీ, చల్లపల్లి ఏసోబు, అఖిశెట్టి శ్రీకాంత్, గజ్జె వెంకటేష్, క్రీస్తుబాబు, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సింగయ్య సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : కీశే టిడిపి నాయ కులు డాక్టర్ మనం సింగయ్య ప్రజలకు అందించిన సేవలు టిడిపి రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు అన్నారు. స్థానికఆర్టీసీ బస్టాండ్ నందు శనివారం మన్నం సింగయ్య 35 వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా డాక్టర్ సింగయ్య విగ్రహానికి అదేవిధంగా ఎన్టీఆర్ విగ్రహాలకు మాజీ సర్పంచ్ నీటి చెరువు సంఘం అధ్యక్షురాలు మన్నం రంగనాయకమ్మ ఎం హరిబాబు స్వాములు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏవి సుందర్ రావులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సింగయ్య ఎన్టీఆర్ విగ్రహాలు చుట్టూ ఒక లక్ష ఇరవై వేల రూపాయల వ్యయంతో ఐరన్ మెష్ మెట్లును దాత మాజీ సర్పంచ్ మన్నం రంగ నాయకమ్మ స్వచ్ఛందంగా వీటిని డాక్టర్ సింగయ్య,అల్లుడు డాక్టర్ ఏవి సుందర్ రావు రమ దంపతులు ,కుమారుడు చిన్న సతీమణి రంగనాయకమ్మలు ప్రారంభించారు. ఈ కార్యక్రమని టిడిపి మండల నాయకులు చిట్టం శెట్టి శ్రీనివాసరావు లు పర్యవేక్షించారు. టిడిపి అభ్యున్నతకు పేదలకు వైద్య సేవలు అందించే దుకు డాక్టర్ సింగయ్య ఎనలేని కృషి చేశారని అన్నారు. అలాగే స్థానిక టిడిపి కార్యాలయం నందు డాక్టర్ సింగయ్య చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి టి నరసింహారావు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్దన్, మండల టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వి కోటేశ్వరరావు, మండల టిఎన్టియుసి అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ అధ్యక్షులు సాదినేని శ్రీరామమూర్తి , మండల టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు ఎన్ మాధవి లత, మండల బిజెపి అధ్యక్షులు బాలినేని కళ్యాణ్ రెడ్డి, బిజెపి నాయకులు బి చెంచి రెడ్డి , టిడిపి నాయకులు చెరుకూరి బోసు పి నారాయణ పాల్గొన్నారు.

హామీలను నిలబెట్టుకున్న పూనాటి

విశాలాంధ్ర- చీమకుర్తి : ఎన్నికల సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే బి.ఎన్. విజయకుమార్ ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్న సమయంలో అక్కడగల హిమగిరి కాలనీ,గంగా కాలనీ ప్రాంతవాసులు మా కాలనీలకు రోడ్డు లేదని, కల్వర్టు లేదని, స్కూలుకు గేట్ లేదని సమస్యలను లేవనెత్తగా ఎమ్మెల్యే పక్కన ఉన్న పూనాటి వెంకట్రావు ఆ పనుల నేను చేయిస్తాను అని హామీ ఇచ్చారు. అయితే పూనాటి వెంకట్రావు ఆ పనులను పూర్తి చేయించి శనివారం కాలనీ వాసులకు రోడ్డు,కల్వర్ట్ మరియు స్కూల్ గేట్ని ఏర్పాటు చేసి ప్రజలకు అందజేయడం జరిగింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న పూనాటి వెంకట్రావుకు అక్కడున్న ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి డైరెక్టర్స్‌కు అభినందనలు

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లుగా ఎంఎల్ఏ సహకారంతో మొబీనా మౌలాలి, నరసింగు సాంబ య్యలు నియమితులయ్యారు. శనివారం సాయంత్రం మండల టిడిపి యస్. సి. సెల్ అధ్యక్షుడు దోల శేషు ఆధ్వర్యంలో మొబీనా మౌలాలి, సాంబయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాలకొండయ్య, మంద్ల రమ ణయ్య, యస్.కె హాజీగౌస్, శేషంమోషే, క్రిష్ణమోహన్, హుస్సేన్ పాల్గొన్నారు.

సీఎం జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పొన్నలూరు : ఆదివారం ఏప్రిల్ 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జన్మదిన వేడుకలు జరుగును కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ నాయకులు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పోషణ్ పక్వాడ పై అవగాహన

విశాలాంధ్ర - కనిగిరి: పౌష్టికాహార పక్షోత్సవాల సందర్భంగా శనివారం మండల పరిధిలోని బల్లిపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలోని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ గర్భవతి అయిన దగ్గర నుండి బిడ్డకు రెండు సంవత్సరముల నిండే వరకు మధ్య ఉన్న కాలం వెయ్యి రోజులని ఈ సమయంలో తల్లికి, అలాగే బిడ్డకు అందే పోషణ వల్ల తల్లి ఆరోగ్యం, శిశువు శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడడంతోపాటు వారి ఎదుగుదల, ఆరోగ్యం, చదువు నేర్చుకునే సామర్థ్యం మీద ప్రభావం చూపుతుందన్నారు. సరైన పోషణ లేకపోతే కలిగే పర్యావసనాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషకాహారం గర్భిణీ స్త్రీలు, బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించాలన్నారు. మైనర్ బాల, బాలికలను పనులకు పంపించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. బాల్యవివాహాలను అరికట్టాలని బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలను వాటి యొక్క పర్యవసానాలను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత లోను తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో అవగాహన కార్యక్రమ ప్రదర్శనను నిర్వహించి బంగారు బాల్యం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కొండారెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు షర్మిల, అరుణ, సుజాత, శివకుమారి, గ్రామంలోని గర్భవతులు, బాలింతలు, బాలికలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రాకు కృషి చేయాలి

విశాలాంధ్ర-రెంటచిం తల: ఆరోగ్యవంతమైన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టిన క్రమంలో అందరూ కృషి చేయాలని మండల తెలుగుదేశం నాయకుడు గొంటు సుమంత్ రెడ్డి అన్నారు. శనివారం రెంటచింతలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నుంచి అధికారులు, ప్రజా ప్రతినిధులు, పారిశుద్ధ్య కార్మికులు ర్యాలీ చేపట్టి పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమ నిర్వహణలో భాగంగా రోడ్లపై పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించి రహదారులను శుభ్రపరిచారు. ర్యాలీని ఉద్దేశించి సుమంత్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి నెల మూడో శనివారం చేపడుతున్న పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించే స్వచ్ఛత కోసం అందరూ అంకితభావంతో పనిచేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కోసం ఇచ్చిన పిలుపును అందరూ పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజినీ దేవి, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండల కేంద్రమైన సంత నూతల పాడు మెయిన్ ఒంగోలు కర్నూల్ రోడ్డు నందు శనివారం గ్రామ పంచాయతీ ఆధ్వ ర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా ఆదేశాల మేరకు ఎంపీడీవో డి.సురేష్ బాబు, పర్యవేక్ష ణలో ఈఓఆర్డి ఎంరమణమ్మ గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్ ప్రతాప్ కుమార్ పంచాయతీ సిబ్బందిలుచే ఈ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో రోడ్డుకు ఇరువైపులా చెత్తాచెదారాలను తొలగించి బ్లీచింగ్ ను స్ప్రే చేశారు.

స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి పురపాలక సంఘం నందు శనివారం స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు నుండి మరియు షాపుల నుండి 50 కేజీల వేస్ట్ సేకరించడం జరిగిం దని చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య తెలిపారు. ప్రజా ప్రతినిధులు పుర ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారని, అన్ని కార్యాలయాలు షాపుల నుండి సేకరించిన 50 కేజీల ఈ వేస్ట్ ఒంగోలు నందు గల ఆర్ఆర్ సెంటర్‌కు పంపడం జరిగిందని తెలిపారు.

ఘనంగా రాము జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ దర్శి రాము జన్మదిన వేడుకలను శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహిం చారు. స్థానిక దర్శి కాంప్లెక్స్‌లో మిత్రులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాముకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన వాహనాలకు పూజ

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని లక్ష్మీ బాలాజీ మైన్స్ అండ్ మినరల్స్ నూతన వాహనాల పూజా కార్యక్రమం మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శనివారం జరిగింది. కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని లక్ష్మీ బాలాజీ మైన్స్ అండ్ మినరల్స్ వడ్లమూడి నాగేంద్రబాబు, పువ్వాడి రాంబాబులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ లక్ష్మీ బాలాజీ మైన్స్ అండ్ మినరల్స్ అధినేతల వ్యాపార అభివృద్ధి దిగ్విజయంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల బాబురావు, నాదెండ్ల మనీ, వేద పండితులు చిమట కార్తీక్ స్వామి పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో మానవాళి మనుగడకే ముప్పు

విశాలాంధ్ర - రేపల్లె : స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇ-వ్యర్థాల నిర్వహణపై పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో పట్టణంలోని నెహ్రూ సెంటర్లో ఇ-వేస్ట్ కౌంటర్‌ను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సెంటర్‌ను పరిశీలించిన రెవెన్యూ డివిజనల్ అధికారిణి ఎన్.రామలక్ష్మి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సక్రమంగా డిస్పోజ్ చేయకపోతే నేల, నీరు, వతావరణం కలుషితమై,మానవాళి మనుగడ దెబ్బతింటుందన్నారు. అనంతరం ఇ-వేస్ట్ సెంటర్‌కు వచ్చిన సిబ్బంది,ప్రజలు మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ కట్టా మంగ, తాహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు,కమీషనర్ కె.సాంబశివరావు, శానిటరి ఇన్స్పెక్టర్ రామచంద్రరావు,పట్టణ జనసేన అధ్యక్షులు ఆర్.మహేష్, పట్టణ బిజెపి అధ్యక్షులు వి.శివరామ్‌ప్రసాద్, టీడీపీ నాయకులు, మునిసిపల్ సిబ్బంది,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఒంగోలు కమిటీ ఏకగ్రీవం

- అధ్యక్ష, కార్యదర్శులుగా సుధాకర్‌రావు, రమేష్ బాబు

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రకాశం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఒంగోలు నగర, రూరల్ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగర అధ్యక్షునిగా పోలవరపు సుధాకర్ రావు, కార్యదర్శిగా టి. రమేష్ బాబులు నియమితులైయ్యారు. శనివారం ఒంగోలులోని కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న రెడ్ క్రాస్లో కమిటీ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని అభినందించారు. నూతన కమిటీని పరిశీలిస్తే, నగర అధ్యక్ష, కార్యదర్శులుగా పాలవరపు సుధాకర్రావు, టి. రమేష్ బాబు, కోశాధికారి సీహెచ్. యోగి రామయ్య, గౌరవ అధ్యక్షునిగా ఏ. రాజా, మీడియా ఇన్చార్జ్ దాసరి సుధాకర్, ఉపాధ్యక్షులుగా ఎం. శ్రీనివాసరావు, హరి నారాయణ, సహాయ కార్యదర్శిగా టి.వి. సుబ్బారావు, కె. వంశీకృష్ణను ఎన్నుకున్నారు. వీరితో పాటు మరో 12 మందిని కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మేముల మాలకొండయ్య, కార్యదర్శి కె. బాలచంద్రం, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు కీలకమైన అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ప్రధానంగా ఆర్ఎంపి, పిఎంపిలకు ఆగిపోయిన కమ్యూనిటీ పారామెడికల్స్ ట్రైనింగ్ను తిరిగి ప్రారంభించాలి. ప్రథమ చికిత్స చేయుటకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్తగా నియమితులైన నగర కమిటీ కార్యవర్గానికి సభ్యులు అభినందనలు తెలియజేశారు.

సర్దార్ గౌతు లచ్చన్నకు ఘన నివాళి

విశాలాంధ్ర - బాపట్ల : సర్దార్ గౌతు లచ్చన్న ఆశయాలతో బీసీ,ఐడుగు బలహీనవర్గాల ప్రజలకు మాజీ సీఎం జగన్ ఎన్నో పథకాలు, రాజకీయంగా ఉన్నత పదవులు కల్పించారని వైసీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు చల్లా రామయ్య అన్నారు.సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా చల్లా రామయ్య వైసిపి,బీసీ సీనియర్ నాయకులు మోర్ల సముద్రాలు గౌడ్,తాత గుండాల అంకయ్యలతో కలిసి పట్టణంలోని చీలు రోడ్ సెంటర్లో గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి బాపట్ల నియోజకవర్గంలో బీసీలకు గౌడ నేతలకు రాజకీయంగా ఎంతో గౌరవాన్ని కల్పించాలని తెలియజేశారు.శీలం శివ గంగ,ముక్కాల చందు,కత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభించి ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించా లని ఇచ్చిన సూచనలతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా ఏఆర్ డీఎస్పీ విజయ సారథి,ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ,అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్,ఎమ్.టి ఆర్ఐ శ్రీకాంత్,ఇతర పోలీసు అధికారులు ఏఆర్ సిబ్బంది అందరు కలిసి పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌ను, ఎస్పీ క్యాంప్ కార్యాలయాన్ని వాటి పరిసరాలను శుభ్రం చేశారు.ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని, భావితరాలకు మెరుగైన ఆహ్లాదకర మైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఆర్ డిఎస్పి తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు, పోలీస్ కార్యాలయాల్లో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించారు. స్టేషన్లు, శుభ్రం చేయడంతో పాటుగా చుట్టుపక్కల పరిసరాలలో ఉండే చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను, పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు.

చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర - బాపట్ల : చెడు వ్యసనాలకు విలాసాలకు బానిసలై సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో వరసగా చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న ఇరువురిని మేదర మేట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. మేదరమేట్లలో చీరాల డీఎస్పీ మోయిన్ శనివారం మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం ఈత ముక్కల గ్రామంకు చెందిన నిందితులు దర్శనాల ఏడుకొండలు, షేక్ ఆషిద్ ఇరువురు స్నేహితులు. వీరు విలాసవంతమైన జీవితంతో పాటు బెట్టింగులు, చెడు వ్యసనాలకు బానిసలై వారి ఖర్చుల కోసం చైన్ స్నాచింగ్ లకు పాల్పడ్డారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల, తిమ్మనపాలెం గ్రామం, ఒంగోలు పట్టణం, కొనకనమిట్ల, చినమన గుండం గ్రామంలోని మహిళలను బైక్‌పై వెంబడిస్తూ అదును చూసుకొని మహిళల మెడలోని బంగారు గొలుసులను లాక్కెళ్లారు. గతంలో దర్శనాల ఏడుకొండలు పై చీమకుర్తి, టంగుటూరు పోలీస్ స్టేషన్లో 4 దొంగతనం కేసులు, షేక్. ఆషిద్ పై కొత్తపట్నం, ఒంగోలు 1వ పట్టణ పోలీస్ స్టేషన్‌లలో రెండు కేసులలో నిందితులుగా ఉన్నారు. కేసులను జిల్లా ఎస్పీ తుషార్ డూడి సవాలుగా తీసుకొని చీరాల డిఎస్పి మోయిన్ ఆధ్వర్యంలో నేతృత్వంలో అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ, కొరిశపాడు ఎస్సై సురేష్, జె. పంగు లూరు ఎస్సై వినోద్ బాబు అద్దంకి రూరల్ సర్కిల్ పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ముద్దాయిలు ఆచూకీ కోసం విస్తృతంగా గాలించారు. శనివారం కచ్చితమైన సమాచారం మేరకు మేదరమెట్ల గ్రామం వై-జంక్షన్ దగ్గరలో మేదరమెట్ల ఎస్సై ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేశారన్నారు. చైన్ స్నాచింగ్ లకు పాల్పడిన 126 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటుగా ద్విచక్ర వాహనాలను ముద్దాయిల వద్ద నుండి స్వాధీన పరుచుకొన్నారు. ఈ కేసులో ప్రతిభ చూపిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఈస్టర్ పండుగను పురస్కరించుకొని బాపట్లలో ఉన్న అన్ని సంఘాల పాస్టర్సు,ఎఫ్.డబ్ల్యు కోల్ ఆధ్వర్యంలో ఆరాధన టీమ్ వారు ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం బాపట్లలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని కోల్,మేజర్ వి. యేసుపాదం,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం ఈ లోకంలో జన్మించారని, అందరిని సమానంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలని,సేవతో ఉండాలని చెప్పిన కరుణామయుడన్నారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.సూర్యలంక ఇండేన్ గ్యాస్ గూడెం వద్ద నుంచి ప్రారంభమై విజయలక్ష్మిపురం మీదుగా కొత్తపేట, దగ్గుమల్లివారి పాలెం, విలియమ్ బూత్, అంబేద్కర్ సర్కిల్, గడియార స్తంభం సెంటర్,పాత బస్టాండ్, చీల్ రోడ్డు సెంటర్, టీచర్స్ కాలనీ వరకు చేరుకుని తిరిగి సిబిజడ్ చర్చ్ వద్ద ముగించారు.ఈ కార్యక్రమంలో కాగిత వరప్రసాద్,గేరా బెనర్జీ మినన్, గేరా మణి భూషణ్ జాన్,చెల్లి అశోక్,బాపట్ల జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు జంగం ప్రవీణ్, జోగి నోవహు, గుడపాటి జాన్ వెస్లీ, పవిత్ర కుమార్, గుమ్మడి ఆనంద్ బాబు, బెన్నీ టీమ్ షాలేం రాజు, చేతన్, మిల్కీ దయాకర్ యూత్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెంలో పెట్రోల్ బంక్‌లో వేసవికాలం కావడంతో కష్టమర్ల కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రంను వైసీపీ బాపట్ల నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ డిప్యూటీ స్పీకర్,మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి శనివారం ప్రారంభించారు. కష్టమర్లకు,నాయకులకు కోన మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ మేనేజింగ్ డైరెక్టర్ పేరాల వెంకట సురేష్,వైయస్సార్‌సిపి కర్లపాలెం మండల అధ్యక్షుడు ఎల్లాపుల ఏడుకొండలు,వైస్ ఎంపీపీ పందరబోయిన సుబ్బారావు,వైయస్సార్ సిపి జిల్లా కార్యదర్శి మండపాటి పరమానందకుమార్, వైసీపీ బాపట్ల నియోజక వర్గం రైతు విభాగం అధ్యక్షుడు ఆట్ల నాగేశ్వర్‌రెడ్డి, బాపట్ల నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు, పెదపులుగువారిపాలెం సర్పంచ్ అక్కల శ్రీనివాసరెడ్డి, బాపట్ల నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జాకీర్ హుస్సేన్, గణపవరం సర్పంచ్ దేవరకొండ అంకమ్మ, ఎంపీటీసీ ఎస్.కె ఆసిఫ్, కో ఆప్షన్ సభ్యుడు ఎండి అమీర్ బేగ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.